batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

6 నవంబర్ 2026
శుక్రవారం

తాజా వార్తల సద్దిమూట

కళాశాల ప్రాంగణంలో వాణిజ్య కార్యకలాపాలు వద్దు

- క్రికెట్ అకాడమీపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- కాలేజ్ ప్రిన్సిపాల్‌కు విద్యార్థి సంఘాల పిర్యాదు

ప్రభుత్వ గిరిరాజ్ కళాశాల ఆవరణలో కమర్షియల్ పద్ధతిలో క్రికెట్ అకాడమీ నిర్వహిస్తున్న వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ

- నిజామాబాద్ సిటీ, బతుకమ్మ




మిగితా..2 లో



రవాణాశాఖ కార్యాలయంలో బలవంతపు వసూళ్లు

రిఫ్లెక్టివ్ టేప్ పేరిట అదనపు వసూళ్లు



ఆందోళనకు దిగిన వాహనదారులు

రేడియం స్టిక్కర్ల పేరుతో జరుగుతున్న వసూళ్లనలు

రవాణా శాఖలో ఆన్ లైన్ సేవలు అనేవి కేవలం ప్రచారానికే పరిమిత మైంది. ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసినా ఆఫ్ లైన్లో పనులు కావాలంటే ఆమ్యామ్యాలు ఇవ్వాల్సిందే. ఉమ్మడి జిల్లాలో 6 యూనిట్ కార్యాలయాలు ఉండగా అన్నింటికి కేంద్ర బిందుగా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం ఉన్న విషయం తెలిసిందే. డిసి కార్యాలయానికి ఎదురుగానే ఆర్టీయే ఏజెంట్ల కార్యాలయాలు వెలిశాయి. అక్కడ ఏజెంట్లు చెప్పిందే అధికారులు వింటారని విమర్శలు ఉన్నాయి. ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసినా ఆఫ్ లైన్ లో అఃధికారులను కలిసి పనులు జరగాలంటే ఏజెంట్లను ముం దుగా కలవాల్సిన పరిస్థతి నెలకొంది. ముఖ్యంగా రవాణా శాఖ ద్వారా నియమితులైన రిఫ్లెక్టివ్ టేప్ లు ప్లేట్ల నిర్వాహకులు వాహనదారుల నుంచి అదనంగా వసూలు చేస్తుండడంతో వాటి యజ మానులు గగ్గోలు పెడుతున్నారు. ట్రాన్స్ పోర్ట్, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు , ట్యాక్సీలకు రిఫ్లెక్టీవ్ టేప్ లు,స్టిక్కర్లు ప్లేట్లను అమర్చితేనే ఫిట్ నెస్ సర్టిఫికెట్లు జారీ అవుతాయి. రెండేళ్లకోసారి కచ్చితంగా సంబంధిత వాహనాలకు ఫిట్ నెస్ కు వెళితే రేడియం స్టిక్కర్లు తప్పనిసరి చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రవాణా శాఖ ఈ నిఃయమనిబంధనలు విధించింది. దానితో తప్పనిసరిగా వాహనదారులు రిఫ్లెక్టీవ్ టేప్ లు, ప్లేట్ల కోసం వచ్చే వాహనదారుల నుంచి అదనంగా వసూలు చేయడంపై గూడ్స్, టాటా ఎసి, ఆపె ట్రాలీ వాహనాల యజమానులు ఆందోళనకు దిగారు. డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. రేడియం స్టిక్కర్ల కోసం జరుగుతున్న వసూళ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సరఫరా చేసిన మెటీరియల్ మాత్రమే వాహనాలకు అమర్చలనే నిబంధనలు ఉన్నాయి. ప్రతి టేప్ ప్లేట్ హోలో గ్రాం లో క్యూ ఆర్ స్టిక్కర్ యూనిట్ ఆన్ లైన్లో ఆమోదిత కంపెనీల మెటీరియల్ మాత్రమే వాహనాలకు రెండు సంవత్సరాలకు గాను రిఫ్లెక్టివ్ స్టిఃక్కర్లు వేసుకోవాలన్న నిబంధనలు వాహనదారుల పాలిట శాపంగా మారింది. ప్రభుత్వ ఉత్తర్వులు 967/ ఆర్ 2024 లోని 30/01 2026 ప్రకారం ఆమోదిత కంపెనీలు నంబర్ తప్పనిసరి కావడంతో వాహనదారులు కచ్చితంగా డిటిసి కార్యాలయంలోని రిఫ్లెక్టెడ్ స్టిక్కర్లు, ప్లేట్లను పెట్టుకోవలసిన పరిస్థతి ఉంది. మెటీరియల్ ఒరిజినాలిటీ విషయంలో క్యూఆర్ స్కాన్ ద్వారా పరిశీలించవచ్చు. వాహనాలకు అన్ని టేప్ లు ప్లేట్లు అమర్చిన తర్వాతనే యఫిక్సేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది.

- నిజామాబాద్, బతుకమ్మ



2 లో



2 లో

పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో

భారీ విద్యార్థి ప్రదర్శన

విప్లవ విద్యార్థి ఉద్యమాల ఊపిరి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అని పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ అన్నారు.

- బోదన్, బతుకమ్మ



యువ పార్లమెంట్-2027కు

తెయూ విద్యార్థిని

యువ పార్లమెంట్-2027కు తెలంగాణ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం యూనిట్--II వాలంటీర్, బోటనీ విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సరం ఎం.ఎస్సీ విద్యార్థిని బడ్డున సాంబిప్తి రాష్ట్రస్థాయి యువ పార్లమెంట్ పోటీలకు ఎంపికైంది. జిల్లా యువజన అధికారి, మై భారత్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్-2027 - యూత్ పార్లమెంట్-2027 జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి నిజామాబాద్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైనది.

- డిచ్ పల్లి, బతుకమ్మ

2 లో

కొడంగల్ సీఎం

మూడు రోజుల పర్యటన

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

2 లో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గమైన కొడంగల్ మూడు రోజుల పాటు పర్యటించ నున్నారు. నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు జరిగే వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయ నున్నారు. మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్ పోను ప్రారంభించడంతో పాటు దాదాపు రూ. 9,100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. పూర్తయిన భవనాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట చేరుకుని అక్కడ నిర్వహిస్తున్న మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభిస్తారు.

- హైదరాబాద్, బతుకమ్మ

పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో భారీ విద్యార్థి ప్రదర్శన





జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 ఏళ్ల అమరత్వ స్ఫూర్తి ర్యాలీ బోధన్ పట్టణంలో శక్కర్ నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పి డి ఎస్ యూ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. గౌతం కుమార్,జన్నారపు రాజేశ్వర్ లు మాట్లాడుతూ ఫ్రెంచ్ విద్యార్థుల తిరుగుబాటు, నక్సల్బరీ శ్రీకాకుళ ఉద్యమ పోరాటాల వెల్లువలో ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్భవించిన పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం,ఉస్మానియా యూనివర్సిటీ కేంద్ర ఉన్న విద్యార్థి ఉద్యమాన్ని కామ్రేడ్ జార్జ్ రెడ్డి వారసత్వాన్ని జంపాలా చంద్రశేఖర్ ప్రసాద్ భుజాన వేసుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంఘ నిర్మాణాన్ని చేశారని,విద్యారంగ సమస్యలు హక్కుల కోసం పోరాటం చేశారని ,సమానతలు లేని సమాజం కోసం ,శాస్త్రీయ సాధన కోసం ఉద్యమించాడని, పాలకులు ఎమర్జెన్సీ కాలంలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను హతమార్చారని ఆయన మరణించి 50 ఏండ్ల గడిచిన ఆయన ఆశయాలు ఇంకా సజీవంగా ఉన్నాయని అన్నారు. పిడిఎస్ యు మాజీ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతూ ప్రజాస్వామిక హక్కులను కలరాస్తూ విధించి చీకటి పలను ఆనాడు ఇందిరా కాంగ్రెస్ కొనసాగిస్తూ నిర్బంధాన్ని ప్రయోగించి పిడిఎస్ నిర్మాత జంపాల ప్రసాదును టీచర్ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్యను విజయవాడలో పట్టుకొని ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా చీకటి గండ అడవుల్లో కాల్చివేశారని వారి హత్యను ఖండిస్తూ దేశవ్యాప్తంగా పెద్ద ఉద్యమం విస్తరించిందని వారు పేర్కొన్నారు జంపాల ప్రసాద్ లాంటి త్యాగజీవి మన బోధన్ ఎత్తుండా గ్రామానికి చెందిన వారు కావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు వారి ఆశయ సాధన కోసం సమ సమాజ స్థాపన కోసం శాస్త్రీయ విద్యాసాధన కోసం సమానమైన విద్య కోసం విద్యార్థులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్,సహాయ కార్యదర్శి ప్రిన్స్,కోశాధికారి సాయినాథ్,జిల్లా కమిటీ సభ్యులు పవన్,భవాని,ఆకాష్,హరి కృష్ణ మరియు పి డి ఎస్ యూ నాయకులు హనుమంత్ రెడ్డి,శ్రీకర్,స చిన్,వరప్రసాద్, పుష్పలత,భాను తదితరులు పాల్గొన్నారు

కొడంగల్ సీఎం మూడు రోజుల పర్యటన

రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారు. అక్కడే ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించే ముఖాముఖిలో పాల్గొంటారు. ఆ తర్వాత పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. అక్కడి నుంచి బయలుదేరి కొడంగల్ చేరుకుంటారు. 8నఉదయం హకీంపేట చేరుకుని స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ. 81 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ ఫార్మాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు. రూ. 4 కోట్లతో నాట్కో సంస్థ సీఎస్ఆర్ వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను, రూ. 2.35 కోట్లతో నిర్మించిన హకీంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం బొంరాస్‌పేటలో రూ. 4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను, రూ. 3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభిస్తారు. అలాగే, కొడంగల్‌లో రూ. 3.80 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం తర్వాత దుద్యాలలో రూ. 3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని, రూ. 12 కోట్లతో నిర్మించిన సమీకృత మండల కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. కోస్గి మండలం నాచారం గ్రామంలో రూ. 5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు--2కు శంకుస్థాపన చేస్తారు. ఈ రహదారిని ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కొత్తపల్లిగూడ నుంచి నాచారం వద్ద, జాతీయ రహదారి 167వీ వరకు నిర్మించనున్నారు. కోస్గిలో రూ. 6 కోట్లతో నిర్మించిన సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. దౌల్తాబాద్ మండలం బాలంపేటలో రూ. 2.35 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. దౌల్తాబాద్ లో రూ. 4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభిస్తారు. అనంతరం కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు. 9న కొడంగల్ నివాసం నుంచి హకీం పేటకు చేరుకుని అక్కడ రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభకు రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాల నుంచి దాదాపు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

రిఫ్లెక్టివ్ టేప్ పేరిట అదనపు వసూళ్లు

క్యూ ఆర్ వెరిఫికేషన్ లేకుండా ఆన్ లైన్ లో ఫిట్ నెస్ ఆమోదించరు. మెటీరియల్, వాటిని అమర్చే ఛార్జీలు సర్టిఫికెట్ ఖర్చులు అన్నీ కలిపి వసూలు చేయాలనే నిబంధనలు ఉన్నాయి. ఫైనాన్స్ లో వాయిదాల పద్ధతిలో వాహనాలను కొనుగులు చేసిన తమకు ఇప్పటికే రిజిస్ట్రేషన్, ఫిట్ నెస్, ఇన్సూ రెన్సులు, రోడ్డు టాక్సుల చెల్లింపులతో మోయలేని భారం పడుతుండగా రేడియం స్టిక్కర్ల పేరుతో జరుగుతున్న వసూళ్లు ఇబ్బందికరంగా ఉన్నాయని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ పెరుగుతోంది. భారీ వాహనాల తో పాటు పెద్ద ట్రాన్స్ పోర్ట్ వెహికల్ లతో పాటు సాధారణ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ లకు రిఫ్లెక్టింగ్ స్టిక్కర్లు అదనపు చెల్లింపులు భారంగా మారాయని వాహనదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం గతంలో మాదిరిగానే రేడియం స్టిక్కర్లకు డబ్బు తీసుకోవాలని, అదనపు వసూల్లు తమకు ఇబ్బందిగా మారాయని వాహనదారులు వాపోతున్నారు.

కళాశాల ప్రాంగణంలో వాణిజ్య కార్యకలాపాలు వద్దు

ఎఐఎస్ఎఫ్, ఎఐపిఎస్ యూ లఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ నెట్ సదుపాయం కళాశాల విద్యార్థుల క్రీడా అభివృద్ధికి ఉపయోగపడాల్సి ఉండగా,కొందరు వ్యక్తులు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అసోసియేషన్ పేరును వాడుకొని ప్రైవేట్ అకాడమీ గా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తూ కమర్షియల్‌గా నిర్వహించడం ఆందోళనకరమని అన్నారు.ప్రభుత్వ భూమి,ప్రభుత్వ వనరులను వ్యక్తిగత ఆదాయ వనరుగా మార్చడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిరాజ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా క్రికెట్ శిక్షణ పొందే అవకాశం కల్పించాలని కోరారు. పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా క్రీడలకు దూరం కాకుండా ప్రభుత్వం అందించిన సదుపాయాలు అందరికీ సమానంగా అందేలా చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు.విద్యార్థి సంఘాల వినతిపై స్పందించిన గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్ర భుత్వ ఆస్తులను నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్నట్లయితే పూర్తి స్థాయిలో విచారణ జరిపి,నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జి ల్లా కార్యదర్శి రఘురాం,ఎఐపిఎస్ యూ,జిల్లా కార్యదర్శి బోడ అనిల్,ఎఐఎస్ఎఫ్ గిరిరాజ్ కళాశాల అధ్యక్షుడు నగేష్,కార్యదర్శి కిషోర్,అనూష సన్ని,రాజేష్,భాను,సోన్ రాజ్,రాంచరణ్,నిరాజ్ఎ,ఐపిఎస్ యూ,నాయకులు రంజిత్,సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

యువ పార్లమెంట్-2027 కు తెయూ విద్యార్థిని

ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ టి. యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి లు సాందీప్తిని అభినందించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సామాజిక, ప్రజాస్వామ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ కె. అపర్ణ, బోటనీ విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ ఎం. అరుణ, ప్రొఫెసర్ బి. విద్యావర్ధిని, బోటనీ విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ -II ప్రోగ్రాం అధికారి డాక్టర్ అహ్మద్ అబ్దుల్ హలీం ఖాన్ సాందీప్తిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె. అపర్ణ ఆకాంక్షించారు.

వేక్-అప్ స్ట్రోక్ అంటే ఏమిటి.. లక్షణాలు ఎలా ఉంటాయి.. ఏం చేయాలి..?

వెబ్ డెస్క్, బతుకమ్మ:రాత్రి నిద్రపోయే ముందు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఉదయం నిద్రలేచేసరికి మాట తడబడడం, శరీరంలోని ఒకవైపు బలహీనత, చూపు మసకబారడం వంటి లక్షణాలతో కనిపిస్తారు. ఇవి నిద్రలో ఉన్నప్పుడే పక్షవాతం (స్ట్రోక్) వచ్చిందనడానికి సంకేతాలు అవుతాయి. దీన్నే వేక్-అప్ స్ట్రోక్ అంటారు. మెదడులోని కొంత భాగానికి రక్తప్రసరణ నిలిచిపోవడం వల్ల స్ట్రోక్ వస్తుంది. రక్తనాళంలో రక్తం గడ్డకట్టి అడ్డంకి ఏర్పడితే ఇస్కీమిక్ స్ట్రోక్ అని, రక్తనాళం చిట్లి మెదడులో రక్తస్రావం జరిగితే మరో రకమైన స్ట్రోక్ అని అంటారు. నిద్రలో లక్షణాలు గుర్తించలేకపోవడంతో మెలకువ వచ్చిన తర్వాతే సమస్య బయటపడుతుంది. చివరిసారిగా ఎలాంటి లక్షణాలు లేకుండా ఆరోగ్యంగా ఉన్న సమయాన్ని లాస్ట్ నోన్ వెల్ టైమ్ అంటారు. స్ట్రోక్ వచ్చిన సమయం తెలియకపోయినా మెదడు స్కానింగ్, వైద్య పరీక్షల ఆధారంగా చికిత్స సాధ్యమో లేదో వైద్యులు నిర్ణయిస్తారు.

లక్షణాలను ఎలా గుర్తించాలి..?

స్ట్రోక్ లక్షణాలను గుర్తించేందుకు బీఫాస్ట్ పద్ధతి ఉపయోగపడుతుంది. ఇందులో బ్యాలెన్స్ అంటే అకస్మాత్తుగా శరీర సమతుల్యత కోల్పోవడం, తల తిరగడం లేదా నడవలేకపోవడం, ఐస్ అంటే చూపు మసకబారడం, రెండుగా కనిపించడం లేదా చూపు కోల్పోవడం ఫేస్ అంటే నవ్వినప్పుడు ముఖం ఒకవైపు వాలిపోవడం, ఆర్మ్ అంటే ఒక చేయి బలహీనంగా మారడం, స్పీచ్ అంటే మాట తడబడడం లేదా మాట్లాడిన మాటలు అర్థం కాకపోవడం. టైమ్ అంటే ఈ లక్షణాల్లో ఏ ఒక్కటి కనిపించినా వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందడం. అకస్మాత్తుగా తిమ్మిరి, గందరగోళం, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కూడా వస్తాయి. తాత్కాలికంగా వచ్చి తగ్గిపోయే లక్షణాలు కూడా మినీ స్ట్రోక్ (టీఐఏ) అవుతాయి. లక్షణాలు తగ్గినా నిర్లక్ష్యం చేయకూడదు. అవి మొదట గుర్తించిన సమయాన్ని, చివరిసారిగా ఆరోగ్యంగా ఉన్న సమయాన్ని నమోదు చేసుకోవాలి.

ముప్పును పెంచే కారణాలు ఇవే..

అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం స్ట్రోక్ ముప్పును పెంచుతాయి. గుండె స్పందన క్రమం తప్పే ఎట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల రక్తం గడ్డకట్టే ప్రమాదం ఉంటుంది. నిద్రలో శ్వాస పదేపదే ఆగిపోయే స్లీప్ అప్నియా కూడా గుండె, రక్తనాళాల సమస్యలతో సంబంధం కలిగి ఉంటుంది. ఉదయం వేళ రక్తపోటు సహజంగా పెరగడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం కూడా కొందరిలో ప్రమాదాన్ని పెంచుతాయి.

పరిస్థితిని బట్టి రక్తం గడ్డలను కరిగించే థ్రాంబోలిసిస్ మందులు లేదా ప్రత్యేక గొట్టం ద్వారా గడ్డను తొలగించే మెకానికల్ థ్రాంబెక్టమీ చికిత్స అందించవచ్చు. ప్రత్యేక మెదడు స్కానింగ్ పరీక్షల ఆధారంగా వేక్-అప్ స్ట్రోక్ బాధితుల్లో కొందరికి కూడా ఈ చికిత్సలు అందించే అవకాశం ఉంటుంది. కోలుకునేందుకు ఫిజియోథెరపీ, మాటకు సంబంధించిన చికిత్స, పునరావాస చికిత్సలు ఉపయోగపడతాయి.

ఏ వయస్సు వారికి వస్తుంది..

స్ట్రోక్ వృద్ధులకు మాత్రమే వస్తుందనుకోవడం పొరపాటు. ఏ వయసు వారికైనా వస్తుంది. ప్రతి స్ట్రోక్‌లోనూ పక్షవాతం రావాల్సిన అవసరం లేదు. కోందరిలో మాట, చూపు, నడక లేదా ఆలోచనా సామర్థ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ముప్పును తగ్గించుకోవడానికి రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ధూమపానానికి దూరంగా ఉండడం, క్రమబద్ధమైన నిద్ర అలవాట్లు పాటించడం అవసరం. విపరీతమైన గురక, నిద్రలో శ్వాస ఆగిపోవడం వంటి లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి.

నిద్రలేచినప్పుడు మాట, చూపు, కదలికలు లేదా శరీర సమతుల్యతలో అకస్మాత్తుగా మార్పు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా అత్యవసర వైద్య సహాయం పొందాలి. సకాలంలో చికిత్స అందించడం వల్ల మెదడుకు జరిగే నష్టాన్ని తగ్గించి కోలుకునే అవకాశాలను మెరుగుపరచవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

బిచ్కుందలో ప్రైవేట్ స్కూళ్ళ ఫీజుల దోపిడీ..

ట్యూషన్ ఫీజుల పెరుతో ప్రైవేట్ స్కూళ్ల ఇష్టరాజ్యంగా వసూళ్లు

కానరాని ఆర్ టిఇ అమలు చేస్తున్న పాఠశాలలు

బిచ్కుంద, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో చదువు అమ్మకానికి పెట్టారు..! విద్యను సేవగా కాదు,కాసుల పంట పండించే వ్యాపారంగా మార్చేశారు. ఇక్కడి ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలకు పేద పిల్లలం టేనే కంటగింపు. విద్యా హక్కు చట్టం చెబుతున్న 25% ఉచిత సీట్లు అంటే వారికి వేగటు. మండలంలో ఒక్క స్కూల్ లోనైనా ఒక్క పేద విద్యార్థికి ఉచితంగా సీటు ఇచ్చిన చరిత్ర లేదు. అడిగితే "సీట్లు లేవు" అని బుకాయిస్తారు. అదే ఫీజు కట్టే పిల్లాడైతే మాత్రం ఎర్ర తివాచీ వేసి మరీ ఆహ్వానిస్తారు. ఇదేనా విద్యా హక్కు..ఇదేనా సామాజిక న్యాయం.. అనే అనుమానాలు కలుగుతున్నాయి.

ఫీజుల బోర్డు ఎక్కడ..

ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి స్కూల్ ముందు ఫీజుల పట్టిక బోర్డు పెట్టాలి. కానీ బిచ్కుందలో ఏ స్కూల్ ముందు ఆ బోర్డు కనిపించదు. ఎందుకంటే బోర్డు పెడితే దోపిడీ బయటపడు



తుంది. అడ్మిషన్ ఫీజు పేరుతో ఒక దోపిడీ, పుస్తకాలు,యూనిఫాం,బస్ పేరుతో మరో దోపిడీ. తల్లిదండ్రులు అడిగితే "నచ్చితే చదివించండి, లేకుంటే లేదు" అనే దర్పం వెలగల బేడుతు న్నారు. పేద తల్లిదండ్రులు కూలి డబ్బులతో, అప్పులు చేసి పిల్లలను చదివిస్తుంటే,ఈ స్కూళ్ల యాజమాన్యాలు మాత్రం లక్షల్లో లాభాలు గడిస్తున్నాయి.

మండల విద్యాశాఖాధికారి ఏం చేస్తున్నట్టు..

అసలు బిచ్కుందలో ఎంఇఓ ఉన్నారా..అన్నదే తల్లిదండ్రుల ప్రశ్న. స్కూళ్లను తనిఖీ చేయాల్సిన అధికారిస్కూళ్ల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు అనే విమర్శలు ఉన్నాయి. ఉన్నా కార్యాలయానికే ,ఫైళ్లకు సంతకాలు పెట్టడానికే పరిమితమ య్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల వారి దోపిడీకి పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తు న్నాయి. అధికారి చూసీ చూడనట్టు ఉంటే స్కూళ్లు రెచ్చిపోకుండా ఉంటాయా.? రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు, జిల్లా విద్యాశాఖాధికారి కూడా అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల బోర్డులను ఎర్పాటు చేయించాలని అదేశాలు ఉన్నా పట్టించు కోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.ఇక ఉపేక్షించేది లేదు..సుప్రీంకోర్టు సైతం ఆర్ టిఇఅమలు చేయాలని మొట్టికాయలు వేస్తుంటే,ఇక్కడి అధికారులు మాత్రం చెవిలో పువ్వు పెట్టుకుని కూర్చున్నారు. తల్లిదండ్రులు ఇప్పుడు తేల్చి చెబుతున్నారు – "ఇది ఫీజుల గోల కాదు,మా పిల్లల భవిష్యత్తు గోల. మా పిల్లలకు రావాల్సిన ఉచిత సీటును ఎవరు తిన్నా ఊరుకునేది లేదు అంటున్నారు.వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ)జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగి,బిచ్కుంద లోని ప్రతి ప్రైవేట్ స్కూల్ ను తనిఖీ చేయాలి. ఆర్ టిఇ సీట్లు ఇవ్వని స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలి. లేదంటే తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తు న్నారు. ట్యూషన్ ఫీజులను బోర్డులలో ప్రదర్శిం చని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నరేష్ నియామకం



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడిగా, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇంచార్జిగా నరేష్ ని యామిస్తూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు నియామక పత్రం అందజేశారు. బీసీ సంఘం బలోపేతం చేయడంలో భాగంగా వివిధ నియోజకవర్గ ఇన్చా ర్జిలను అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం పటిష్ట నిర్మాణాన్ని చేయాలని జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశం బీసీ సంక్షేమ సం ఘం ఉపాధ్యక్షుడుగా, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బండారి నరేష్ ని నియామకం చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా లోనే పెద్ద నియోజకవర్గమైన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బండారి నరేష్ రాకతో బలోపేతం అవుతుందని నరాల సుధాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్ దేశాయి గంగాధర్, అంకం రావు, బాలన్న, హనుమాండ్లు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాలో పేకాటపై ఉక్కుపాదం



కామారెడ్డి,బతుకమ్మ:కామారె డ్డిజిల్లాలో జూదం పై పోలీసు ల మెరుపు దాడులు నిర్వహిం చారు. పండుగ సందర్భంగా జరుగుతున్న పేకాట వారోత్స వాలపై నియంత్రణ కోసం నాలుగు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసిన జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర దూకుడుగా వ్యవహరిస్తున్నారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా 9 ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. జూదం ఆడుతున్న 50 మందిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,06,390 నగదు,48 ఫోన్లు,18 బైకులు స్వాధీనం చేసుకున్నారు. వారిపై గేమింగ్ యాక్ట్ కింద 9 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జూదంసంపాదన మార్గం కాదు.. ఉన్నదాన్ని కోల్పోయే వ్యసనం.కష్టపడి సంపాదించండి.కుటుంబభవిష్యత్తును కాపాడుకోండి అని పిలుపు నిచ్చారు. ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసిన తరువాత జిల్లా వ్యాప్తంగా 15 కేసులు, 65 మందిని అరెస్టు చేసి రూ.2.68 లక్షల నగదు, 57 సెల్ పోన్ లు,23వాహనాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు.

డిసెంబర్ నాటికి ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

ధర్పల్లి , బతుకమ్మ : ధర్పల్లి మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పుతు న్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తుది దశ నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా చేపట్టి డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ధర్పల్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల స్థాయి నుండి 100 పడకలకు పెంచుతూ ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిన నేపథ్యంలో రూ. 33.15 కోట్ల నిధులను వెచ్చిస్తూ అధునాతన వసతులతో నూతన భవన నిర్మాణం జరుపుతున్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే 90శాతం వరకు పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, ఇంకనూ చేపట్టాల్సి ఉన్న తుది దశ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మిగతా పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మాతాశిశు, పీడియాట్రిక్ విభాగాలు, క్యాజువాలిటీ, రేడియాలజీ, ఆపరేషన్



థియేటర్లు, ఆయుష్ బ్లాక్, మేల్, ఫిమేల్ వార్డు, ఆప్తాలమిక్, డెంటల్, ఓ.టీ, డయాగ్నొస్టిక్ తదితర విభాగాలను కలెక్టర్ సందర్శించి పనుల నాణ్యతను నిశితంగా పరిశీలన జరిపారు. నాణ్యత విషయంలో ఎక్కడ కూడా రాజీ పడవద్దని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు చేపట్టే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తేవాలని సూచించారు. తుది దశ పనులను క్రమం తప్పకుండా సందర్శిస్తూ పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల నిర్మాణాలు, నిర్దేశించిన విధంగా సదుపాయాలు



అందుబాటులోకి వచ్చాయా లేదా అన్నది నిర్ధారణ చేసుకున్న తరువాతే హ్యాండ్ ఓవర్ చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన అన్ని వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్ భుజంగరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, స్థానిక తహసిల్దార్ శాంత, టీజీఎంఐడీసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు తదితరులు ఉన్నారు.

నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు

ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ సిటీ , బతుకమ్మ : ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ అధ్యక్షతన క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు అమలుపై సమావేశం జరిగింది. జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్స్ గురించి కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కింద రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణ తీరు పట్ల ప్రత్యేక పర్యవేక్షణ జరుపుతూ, నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. అన్ని నిబంధనలు పాటించే ఆసుపత్రులకే అనుమతులు, రెన్యూవల్స్ చేయాలని సూచించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయకూడదని, నిబంధలకు అనుగుణంగా సదుపాయాలు కలిగి ఉన్న వారికి నిర్దేశిత గడువులోపు అనుమతులు మంజూరు చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎవరైనా అవకతవకలకు అస్కారం కల్పించినట్లు ఫిర్యాదులు వస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులైన అధికారులు, సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగించేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా కొనసాగుతున్నట్లు అయితే వెంటనే నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా, ప్రభుత్వం రూపొందించిన కొత్త నిబంధనలపై ఆసుపత్రుల నిర్వాహకులు అవగాహన పెంపొందించుకుని, వాటిని తుచ తప్పకుండా పాటించేలా చూడాలన్నారు. పార్కింగ్ ఏరియా, అగ్ని ప్రమాద నివారణ జాగ్రత్తలు వంటివి విధిగా పాటించాలని, అన్ని ఆసుపత్రుల్లో వైద్య రుసుముల వివరాలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, రోడ్డు ప్రమాద బాధితులకు పీ.ఎం రాహత్ పథకం కింద తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు చొరవ చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్



సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ, వైద్య వ్యవస్థ ప్రతిష్టను పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, నిజామాబాద్, బోధన్ ఐ.ఎం.ఏ శాఖల అధ్యక్షులు డాక్టర్ విశాల్, డాక్టర్ ముకరంజా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పిట్లం బాణసంచా దుకాణాలపై

అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

షాపుల నిర్వాహణలపై ఉన్నతాధికారుల ఆదేశాలు నడుస్తాయా ?

పిట్లం,బతుకమ్మ.కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బాణసంచా దుకాణాల నిర్వహణ,భద్రతా ఏర్పాట్లు,ప్రభుత్వ నిబంధనల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. పిట్లంలో బాణసంచా విక్రయిస్తున్న దుకాణాలకు సంబంధిత అధికారుల నుంచి చెల్లుబాటు అయ్యే లైసెన్సులు ఉన్నాయా?దుకాణాల్లో అగ్ని మా పక పరికరాలు అందుబాటులో ఉన్నాయా?బాణసంచాను నిబంధ నల ప్రకారం నిల్వ చేస్తున్నారా?ప్రజలకుపక్కనే ఉన్న దుకాణాలకు ప్రమాదం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారా?అనే అంశాలపై తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. కాలం చెల్లిన పటాకుల విక్ర యాలు చేస్తున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. అంతే గాకుండా పన్ను లను ఎగవేసే టపాసులను నిల్వ చేశారని సమాచారం...ముఖ్యంగా పోలీసు శాఖ (జిల్లా ఎస్పీ,పరిధిలోని పోలీసు అధికారులు)అగ్నిమాపక శాఖ,రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టి, అనుమతులు భద్రతా ప్రమాణాలను పరిశీలించాలని కోరుతున్నారు. నిబంధనలు పాటించని దుకాణాలు గుర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసు కోవాలి. అదే సమయంలో నిబంధనలు పాటిస్తూ వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు వ్యవహ రించాలి.అధికారులు స్పందించి పిట్లంలోని బాణసంచా దుకాణాల భద్రతా పరిస్థితులపై తనిఖీలు నిర్వహించి,బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే విషయం లో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.



కోర్టు దిక్కారం కేసులో
సిఐకి నాలుగు వారాల సాధరణ జైలు



హైదరబాద్, బతుకమ్మ:హఫీజ్‌పేటలోని ఒక ఆస్తిపై శాశ్వత నిరోధక ఉత్తర్వులు పొందిన వ్యక్తులకు పోలీసు రక్షణ కల్పించాలన్న కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా, కావాలనే ధిక్కరించినందుకు సర్కిల్ ఇన్స్ పెక్టర్ కు హైకోర్టు శిక్ష విధించింది. మియాపూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. ప్రేమ్ కుమార్‌కు నాలుగు వారాల సాధారణ కారా గార శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా విధిస్తు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సి.వి. భాస్కర్ రెడ్డి మంగళవారం తీర్పు చెప్పారు.

సుర్బిర్యాల్‌లో ఈ-శ్రమ్ కార్డులపై అవగాహన



ఆర్మూర్, బతుకమ్మ: ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం అసంఘటిత కార్మికులకు ఈ-శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీశైలం మాట్లాడుతూ... అసంఘటిత రంగంలో పని చేసే ప్రతీ కార్మికుడు తప్పనిసరిగా ఈ-శ్రమ్ కార్డు నమోదు చేసుకోవాలని, దీని ద్వారా రూ. 2 లక్షల ప్రమాద భీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా పొందే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం శ్రీనివాస్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్,ఉప సర్పంచ్ , కారోబరి , వార్డు సభ్యులతో పాటు మహిళలు, పెద్దలు, యువకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

దూడలకు ఉచిత నట్టల నివారణ టీకాలు...

రుద్రూర్, బతుకమ్మ: రుద్రూర్ మండల కేంద్రంలోని బొప్పాపూర్, సులేమాన్ నగర్ గ్రామాలల్లో గురువారం మూడు నెలల లోపు దూడలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 70 దూడలకు ఉచిత నట్టల నివారణ మందులను వేయడం జరిగిందని పశు వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ సుమలత కృష్ణ, సిబ్బంది సాయిరాజ్, పాషా, అటెండర్ గంగారాం, పశువుల పెంపకం దారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో కొనసాగుతున్న పనుల్లో నాణ్యత ఎంతో ముఖ్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరం లోని 22, 25, 35వ డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన కార్పొరేషన్ కౌన్సిల్ లో ప్రతి డివిజన్ కు 20 లక్షల నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని డివిజన్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. అలాగే డివిజన్ కు కోటి రూపాయల పనులు కూడా కొన్ని డివిజన్ లో ప్రారంభమయ్యాయని, మరికొన్ని ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. అమృత్ 2 పథకం



కింద నగరంలో యూజీడీ పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. అయితే పనుల్లో వేగం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి సూచించడం జరిగిందన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని, కావున పొదుపుగా వాడుకోవాల న్నారు. ప్రధానంగా అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని చెప్పడం జరిగిందన్నారు. అలాగే ఇందూరులోనే ఘన చరిత్ర గల అతి పురాతనమైన శ్రీల్లా రామాలయ అభివృద్ధిలో భాగంగా రోప్ వే కూడా రాబోతుంద న్నారు. ఇటీవల ఇందుకు సంబంధించిన అధికా రులు, కంపెనీ ప్రతినిధులు సందర్శించా రని గుర్తు చేశారు. కార్యక్రమంలో మేయర్ కూరగా యల ఉమారాణి, 22వ డివిజన్ కార్పొరేటర్ వైష్ణవి సుధా, 25వ డివిజన్ కార్పొరేటర్ చింతకా యల రాజేందర్, 35వ డివిజన కార్పొరేటర్ ఎర్రం సుధీర్, బీజేపీ నాయకులు పవన్ ముందడ , శ్రీనివాస్, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచనలకు చెకుముకి సైన్స్ సంబరాలు

కలెక్టర్‌చే గోడప్రతుల ఆవిష్కరణ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :ఆలోచనలు, పరిశీలన శక్తి, సృజనాత్మకతను పెంపొందించి, విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించేందుకు 'చెకుముకి సైన్స్‌సంబురాలు'ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.సమాజంలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు, దాదాపు 40 ఏళ్లుగా జనవిజ్ఞాన వేదిక వివిధ రూపాల్లో చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించే ఈ 'సైన్స్ టాలెంట్ టెస్ట్' లు ఈ నెల 12న పాఠశాల స్థాయి, 21న మండల స్థాయి, 28న జిల్లా స్థాయి పరీక్షలు.. అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డిసెంబర్ 11,12,13 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలు హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని జేవీవీ జిల్లా అధ్యక్షులు సక్కి ఉదయ్ కుమార్ తెలిపారు. జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు అజయ్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి పెంచడానికి ఈ 'టాలెంట్ టెస్ట్' చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నగా.. ఈ అవకాశాన్ని అన్ని పాఠశాలలూ సద్వినియోగం చేసుకోవాలని చెకుముకి జిల్లా బాధ్యులు మల్లని శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా కమిటీ ముఖ్య సభ్యులు ఖైలే పండరి,సిహెచ్ గంగాధర్, బాస రాజేశ్వర్, పులి జైపాల్, రామ్మోహన్ రావు,



రవీంద్రనాథ్ సూరి, శ్రీహరి ఆచార్య, షకీల్ అహ్మద్, ఎం ఏ బారి, బొడ్డు లక్ష్మణ్, తిమ్మాపురం దిలీప్, కే గంగాధర్, వి గంగారాం, ఆర్ గిరి, వంశీరాజ్, గైక్వాడ్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం.

సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ

సిరికొండ, బతుకమ్మ :యేండ్ల నుండి కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న నిరుపేదల భూములను వెంటనే 22ఏ నిషేధిత జాబితా నుండి తొలగించాలని, లేనిపక్షంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని సీపీఐ(ఎం. ఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ హెచ్చరించారు. ఏఐయుకెఎస్ సిరికొండ, ధర్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. సిరికొండ మండల కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పేద ప్రజలు తమ కబ్జాలో ఉన్న భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. అలాంటి భూముల విషయంలో అటవీ శాఖ అధికారులు నోటీసులు జారీ చేస్తూ పేద రైతులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అటవీ శాఖ అధికారుల వేధింపులను నిలిపివేయాలని, 22ఏ నిషేధిత



జాబితా నుంచి భూములను తొలగించి పేద రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇంక ఇలానే కొనసాగిస్తే అసెంబ్లీని ముట్టడిస్థం అన్నారు. స్థానిక రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డో సిరికొండ, గడుకోల్, హుస్సేన్ నగర్, రావుట్లకు చెందిన రామచంద్ర పల్లి నడిమి తండా, జంగిల్ ఓడి తండా, మెట్టు తండా, పందిమడుగు, తాటిపల్లి, జినిగాల లాంటి అనేక గ్రామాల్లో పోడు రైతుల సమస్యను మానవత్వంతో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పట్టాలని సైతం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత వీరిపై ఉందన్నారు.



చేస్తాం చేస్తామంటూ మూడు సంవత్సరాలు గడిచిందని ఇంకా రెండేళ్ల లోపునా సమస్యలు పరిష్కరిస్తే ప్రజలు హర్షిస్తారని లేకపోతే వీరికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్ .రమేష్ సీపీఐ (ఎం. ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు, బి . కిషన్ ఏఐయు కెఎస్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు, ఆర్. దామోదర్, ఎఐయుకెఎస్ ఆర్మూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి,ఏఐయుకెఎస్ జిల్లా కోశాధికారి ఎం . లింబాద్రి, డివిజన్ నాయకులు,బి. సర్పంచ్ఎం.పండరి, మండల నాయకులు గ్యామ గంగారాంపి. ఎల్లయ్యసి.హెచ్. రాంచందర్.జె. బాల్ రెడ్డి,ఎం. సాయిరెడ్డి,జంగల్ రాజుతదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్‌లో ప్రతిభా కనబరిచిన విద్యార్థినీలకు అభినంధన



సదాశివ నగర్, బతుకమ్మ: సదాశివ నగర్ మండలం మర్మల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు కామారెడ్డి లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు, బహుమతులు గెలుపొందారు. గురువారం కళాశాలలో విద్యార్థినిలకు ప్రిన్సిపల్ డాక్టర్ సి శోభారాణి అభినందించారు కామారెడ్డి



నందు నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్ లో అత్యుత్తమ ప్రతిభ తో నాటక ప్రదర్శన లో ప్రథమ బహుమతి,జానపద నృత్య ప్రదర్శన లో ప్రథమ బహుమతి, జానపద గాన పోటీలో ద్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్.కే.వనజ, సభ్యులు నవనీత, ప్రియాంక తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

ఆలయాల పరిరక్షణకు పాటుపడాలి

బీజేపీ అధ్యాత్మిక సెల్ సమావేశంలో
ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లాలోని ఆలయాల పరిరక్షణకు పాటుపడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ అధ్యాత్మిక సెల్ నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన ఆధ్యాత్మిక సెల్ హిందూ ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రధానంగా జిల్లాలో చారిత్రాత్మక ఆలయాలు ఎన్నో ఉన్నాయన్నారు. వాటి భూముల పరిరక్షణ చేపట్టాలన్నారు. ఆలయాలపై దాడులు వ్యతిరేక కార్యకలాపాలను ఎదిరించి ఆసరాగా నిలవాలని సూచించారు. హిందువులందరినీ కలుపుకొని సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఆలయాల భూముల కబ్జాలను ఆక్రమణలను అడ్డుకోవాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీలను నియమకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యాత్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ సూర్య



ప్రకాష్ రావు, కో కన్వీనర్ నిరంజన్ దేశాయ్, జాయింట్ కన్వీనర్ నవీన్, జిల్లా కన్వీనర్ మేఘా సుబేదార్, రాష్ట్ర సలహాదారు ఉదయ్ మహారాజు, జిల్లా కో కన్వీనర్ రాజేష్, చంద్ర కాంత్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు బస్సు రాదు..ఎక్స్ ప్రెస్ బస్సు ఆపరు

స్టేజికి దూరంగా ఆర్టీసీ బస్సులు విద్యార్థులకు తప్పని తిప్పలు

తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంతాల ప్రయాణికులు.



సదాశివ నగర్, బతుకమ్మ:ఆర్టీసీ డ్రైవర్లు పల్లె వెలుగు బస్సును గ్రామ స్టేజి దాటి 100 మీటర్ల దూరంలో ఆపుతున్నారు వివిధ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ గాంధారి బాన్సువాడ మండలాలలో రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో ఆర్టీసీ బస్సులలో మహిళ ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిన విషయం తెలిసిందే. ఇంతవరకు బాగానే ఉన్నా విద్యార్థులకు మాత్రం కష్టాలు తీవ్రమయ్యాయి. పలు గ్రామాల్లో పల్లె వెలుగు బస్సులు సరైన సమయానికి రాకపోవడంతో పాటు గ్రామాల మీదుగా వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపడం లేదు. ప్రధానంగా విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి నుండి బాన్సువాడ వరకు సుమారు 22?బస్సు స్టేజీలు ఉన్నాయి. భూంపల్లి, లింగంపల్లి, మల్లుపేట్, గుడిమేట్, మాధవపల్లి, గండివేట్ రాంపూర్ గడ్డ, గౌరారం, తిమ్మాపూర్, సర్వాపూర్, చిన్న పోతంగల్, పెద్ద పోతంగల్ , మేడిపల్లి, కృష్ణానగర్, జక్కలదని తాండ, ముందేల్లి ఎక్స్ రోడ్డు ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సు రాదు ఎక్స్ ప్రెస్ బస్సు ఆపరు. గాంధారి మండలంలోని ముందేల్లి ఎక్స్ రోడ్డు, సర్వాపూర్, పెద్ద పోతంగల్ లో మాత్రమే ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపుతున్నారు. దీనికి తోడు కామారెడ్డి బాన్సువాడ డిపోల నుంచి పల్లె వెలుగు బస్సులను కుదించి ఎక్స్ ప్రెస్ పెంచడంతో గ్రామాల నుంచి పట్టణానికి కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న పల్లె వెలుగు బస్సులు సైతం సరైన సమయానికి రాకపోవడంతో వివిధ పనుల కోసం వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు బస్సులలో ప్రయాణికులు అధికంగా ఉండడంతో ఆర్టీసీ డ్రైవర్లు కొన్ని స్టేజీల వద్ద బస్సులు ఆపకుండా వెళ్ళిపోతున్నారు. అసలు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు గంటకొకటి వస్తుండడం వచ్చిన బస్సులు ఆపకుండా వెళ్లిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కొందరు ఆర్టీసీ డ్రైవర్లు బస్సును గ్రామ స్టేజి దాటి 100 మీటర్ల దూరంలో ఆపుతున్నారు చిన్నారులు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు కామారెడ్డి నుంచి బాన్సువాడ వరకు పల్లె వెలుగు బస్సులను పెంచాలని విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తూ బస్సులు ఆపకుండా వెళుతున్న డ్రైవర్లు కండక్టర్లపై చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు 100 టీషర్ట్‌లు పంపిణీ



ఏర్గట్ల, బతుకమ్మ: ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ పాఠశాలలో పేరెంట్స్,టీచర్స్ సమావేశం గురువారం రోజు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తాళ్లా రాంపూర్ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు అలాగే విద్యార్థులకు విద్యపై అవగాహన కల్పిస్తూ మాట్లాడడం జరిగింది. మరియు కార్యక్రమంలో డిస్టిక్ తపస్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కిషన్ రెడ్డి, స్కూల్ విద్యార్థుల కొరకు టీ షర్ట్ లు అవసరాన్ని వివరించిన వెంటనే పూర్వ విద్యార్థి అయినటువంటి బాచన్ పల్లి శెట్టి సతీష్, తాళ్ల రాంపూర్ స్కూలుకు 38 వేల రూపాయలు విలువ చేసే100 టి షర్టు పాఠశాలకు ఇవ్వడం జరి గింది. ఇట్టి సందర్భంగా గ్రామ ఇన్చార్జి సర్పంచ్ చాట్ల జనార్ధన్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాంపల్లి శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, బాచన్ పల్లి శెట్టి సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

క్రీడలు మానసిక వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి

తెయూ ఉపకులపతి యాదగిరి రావు



డిచ్ పల్లి, బతుకమ్మ : తెలంగాణ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్--టీ7 క్రీడా టోర్నమెంట్‌ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. యాదగిరిరావు ప్రారంభించారు .ఈ టోర్నమెంట్‌లో అప్లైడ్ ఎకనామిక్స్, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ, ఇంటిగ్రేటెడ్ ఫార్మసీ, ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ టి. యాదగిరిరావు క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి, వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం, ఏకాగ్రత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతా యని వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో స్నేహభావాన్ని, సమష్టి కృషిని,



ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్--1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సీ హెచ్ శ్రీనివాస్ ఉపకులపతి వెంట పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.

శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహ

ఏర్పాటుకు భూమి పూజ...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండలం ?అంబం (ఆర్) గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు కు గురువారం గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్, ఉప సర్పంచ్ రేపల్లి సాయి ప్రసాద్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బడే రాము, ఉపాధ్యక్షులు బట్టు వీరయ్య, క్యాషియర్ సగిరెల్లి పండరి, కార్యదర్శి శానం శ్రీకాంత్, శివాజీ కమిటి అధ్యక్షులు శానం బాలు, కోర్ కమిటీ తేజ, మంత్రి సురేష్, గ్రామ పెద్దలు పట్టేపు రాములు, అత్కూరి మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ తలసేమియా వార్డును సందర్శించిన డాక్టర్ వర్షిణి



నిజామాబాద్ సిటి, బతుకమ్మ:హైదరాబాద్‌లోని సిటిజెన్స్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ పీడియాట్రిక్ హెమటాలజీ, ఆంకాలజీ ,బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వైద్య నిపుణురాలు డాక్టర్ వర్షిణి బండి నిజామాబాద్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తలసేమియా వార్డును సందర్శించారు. గురువారం డాక్టర్ వర్షిణి వార్డులో చికిత్స పొందుతున్న తలసేమియా చిన్నారులను ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి, వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ, పిల్లలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించడం, వైద్యుల సూచనలను పాటించడం, సరైన పోషకాహారం అందించడం వంటి పలు ముఖ్యమైన సూచనలు చేశారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తలసేమియా వార్డును నిర్వహిస్తున్న తీరును పరిశీలించిన డాక్టర్ వర్షిణి బండి, చిన్నారులకు అందిస్తున్న సేవలు, వార్డులో నిర్వహిస్తున్న పరిశుభ్రత, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను అభినందించారు. రెడ్ క్రాస్ యాజమాన్యం చిన్నారుల పట్ల చూపిస్తున్న



మానవతా దృక్పథం, సేవా భావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పోతంకర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ డాక్టర్ శీను నాయక్, కోశాధికారి కెంపుల నాగరాజు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ రైతు అవార్డు అందుకోవడం అభినందనీయం

కాంగ్రెస్ గ్రామశాఖ ప్రెసిడెంట్ డి. స్వామి



భీమ్ గల్, బతుకమ్మ :ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆవలంభిస్తూ పామాయిల్ సాగులో అధిక దిగుబడులను సాధించి అయిటి రవీందర్ ఉత్తమ రైతు అవార్డును అందుకోవడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ ప్రెసిడెంట్ దాకటి స్వామి అన్నారు. మండలంలోని బడాభీమ్ గల్ కు చెందిన ఉత్తమ అవార్డు గ్రహీత అయిటి రవీందర్ ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సాంప్రదాయ పంటలకు భిన్నంగా పామయిల్ సాగును ఎంచుకొని శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడిని సాధించడం గొప్ప విషయం అన్నారు. రైతు రవీందర్ కు వ్యవసాయంపై ఉన్న ఆసక్తి, కృషి, పట్టుదల ఆయనకు ఉత్తమ రైతు అవార్డు దక్కేలా చేశాయన్నారు. వ్యవసాయ సాగులో మేలుకువలు పాటించడం ద్వారా మంచి దిగుబడి, మంచి ఆదాయం పొందవచ్చునని ఆయన నిరూపించారన్నారు. ఆయన సాధించిన విజయం గ్రామానికే మంచి పేరు తెచ్చి పెట్టిందన్నారు. ఒక రైతు సాధించిన విజయం మరికొందరు రైతులకు మార్గదర్శకంగా నిలుస్తుందని, రవీందర్‌ను ఆదర్శంగా తీసుకొని ఇతర రైతులు కూడా ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ప్రతిభ కనబరిచే రైతులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరమని, ఇలాంటి అవార్డులు రైతుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయటి రవి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రాగుల మోహన్,సురేష్, బాల రాజ్, రావుల లింబాద్రి,కోమటి శంకర్, రాజేశ్వర్, జంగం ప్రభు,హరీష్, సుల్ల భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

యాదవ ఇంటెలెక్చవల్ ఫోరం జిల్లా అధ్యక్షురాలిగా మంజులా యాదవ్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:నిజామాబాద్ జిల్లా యాదవ ఇంటెలెక్చవల్ ఫోరం అధ్యక్షురాలిగా మంజులా యాదవ్ నియమితులయ్యారు. ఈమేరకు యాదవ ఇంటెలెక్చవల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కమిటీకి గురువారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నియామకపత్రాలు అందజేశారు. నిజామాబాద్ నగరానికి చెందిన మంజులా యాదవ్ క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్నారు. యాదవ ఇంటెలెక్చవల్ ఫోరం జిల్లా అధ్యక్షురాలిగా మంజులా యాదవ్ తో పాటు ఉపాధ్యక్షుడిగా మహేష్ యాదవ్ (సర్పంచ్), ఎర్రం గణేష్ లను నియమించగా ప్రధాన కార్యదర్శిగా గుజ్జ అశోక్ యాదవ్, కార్యదర్శి 1గా గిరియాదవ్, కార్యదర్శి 2 గా దినేష్ యాదవ్, అధికార ప్రతినిధిగా ప్రవీణ్ యాదవ్, కోశాధికారిగా లక్ష్మణ్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా గంగాధర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సంజీవ్ యాదవ్, అనూష యాదవ్ లను నియమించారు. నిజామాబాద్ జిల్లాలో యాదవ సామాజిక వర్గం అభ్యున్నతికి పాటుపడుతామని నూతన జిల్లా అధ్యక్షురాలు మంజులా యాదవ్ అన్నారు.

మినీ స్టేడియం కోసం మంత్రికి ఎమ్మెల్యే వినతి



ఆర్మూర్, బతుకమ్మ : కలిసి ఆర్మూర్ పట్టణంలో మినీ స్టేడియం, అంకాపూర్ ఎస్సీ కాలనీలో మినీ స్టేడియం మంజూరు చేయాలని రాష్ట్ర క్రీడా, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంత యువతలో క్రీడా ప్రతిభ ఎంతో ఉంది. సరైన వేదిక, సౌకర్యాలు లేక ఆ ప్రతిభ వృథా కాకూడదు. మన పిల్లలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు ఈ స్టేడియంలు ఎంతో అవసరమని మినీ స్టేడియం మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే మంజూరు అవుతుందని ఆశిస్తున్నానని తెలిపారు.

నిజామాబాద్ మెడికల్ కాలేజీకి
అదనంగా 17 పిజీ సీట్ల మంజూరు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలకు పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ అసెస్మెంట్ అండ్ రేటింగ్ బోర్డ్ అదనంగా 17 పిజీ సీట్లను మంజూరుచే సిందని కళాశాల ప్రిన్సిపాల్, అదనపు డిఎంఈ ప్రొఫెసర్ డా.ఎస్.క్రిష్ణ మోహన్ రావు తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను 81 పిజీ సీట్లు ఉండగా అదనపు మంజూరుతో దాని సంఖ్య 98కి చేరినట్లు తెలిపారు. వైద్య కళాశాలకు కమ్యూనిటీ మెడిసిన్ లో 4 పిజీ సీట్లు , అనస్థీషియా లో 6 సీట్లు, పాథలాజీలో 4 సీఃట్లు, ప్రసూతి స్త్రీ రోగ వైద్యంలో 3సీట్లను కేటాయించిందని తెలిపారు నిజామాబాద్ జిల్లాలో వైద్య విద్యకు ప్రభుత్వ కళాశాలలో పిజీ అదనపు సీట్ల మంజూరుతో డెవలప్మెంట్ లో ముందడుగు పడిందని తెలిపారుః. వైద్య విద్యఅభ్యాసనతోపాటు వైద్యానికి ఇది శుభపరిణామమని అన్నారు.



ఎసిబికి చిక్కిన డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్



వెబ్ డెస్క్, బతుకమ్మ: క్యాటరింగ్ బిల్లును క్లియర్ చేసేందుకు లక్ష రూపాయల లంచం తీసుకుంటూ జిల్లా యూత్ స్పోర్ట్స్ అఫీసర్ ఎసిబికి చిక్కా రు. మహబూబ్ నగర్ రేంజ్ ఎసిబి అధికారుల కథనం ప్రకారం వివరా లిలా ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లా యువజన క్రీడల అధికారి జక్కు రాజేందర్ రెడ్డి క్యాంటిన్ నిర్వాహకుడి నుంచి తనవద్ద టైపిస్ట్ గా (కాంట్రాక్ట్) గొర్రె ఉమేష్ ద్వారా లంచం స్వీకరిం స్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకు న్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఆగస్టు మాసంలో వాలీబాల్ టోర్న మెంట్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఆ టోర్నీకి వచ్చిన వాలీబాల్ క్రీడాకారులకు వసతితో పాటు భోజనం అందిం చారు. సంబందిత క్యాంటిన్ పెండింగ్ బిల్లు రూ.3.10లక్షలుగా ఉంది. వాటిని క్లియర్ చేసి ఇవ్వాలంటే తనకు లక్ష రూపాయల లం చం ఇవ్వాలని రాజేందర్ రెడ్డి క్యాంటిన్ నిర్వాహకునికి డిమాండ్ చేశా రు. బాధితుడు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేయగా గురువారం వలపన్ని పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి ఎసిబి న్యాయస్థానం ముందు హాజరుపరిచినట్లు అధికారులు తెలిపారు.

రూ.30 లక్షల నిధులతో
నూతన భవనాల ప్రారంభం



లింగంపేట , బతుకమ్మ : లింగంపేట మండలం జగదాంబ తండా గ్రామంలో రూ.30 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం (రూ.20 లక్షలు), మహిళా సంఘ భవనం (రూ.10 లక్షలు)లను స్థానిక ఎమ్మెల్యేమదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. జగదాంబ తండా గ్రామ అభివృద్ధికి సహకరించి, భవనాల నిర్మాణానికి స్థలాన్ని దానం చేసిన దాతను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే గ్రామంలో అభివృద్ధి పనులను ముందుండి నడిపిస్తూ, భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన గ్రామ సర్పంచ్‌ను అభినందించారు.గత రెండున్నర సంవత్సరాల పాలనలో జగదాంబ తండా గ్రామ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ భారీగా నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, మహిళా సంఘ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించడంతో పాటు, గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నాలుగు బోర్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్, గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాన్సువాడ నుంచి శబరిమలకు మహా పాదయాత్ర

జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి



బాన్సువాడ, బతుకమ్మ :బాన్సువాడ పట్టణం నుంచి కేరళలోని పవిత్ర శబరిమల క్షేత్రానికి చేపట్టిన 'సువర్ణ భూమి శబరిమల మహా పాదయాత్ర' గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బాన్సువాడ నుంచి శబరిమల వరకు పాదయాత్రగా బయలుదేరుతున్న అయ్యప్ప స్వామి భక్తులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేసి, జెండా ఊపి మహా పాదయాత్రను లాంఛనంగా



ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి,పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, అయ్యప్ప గురుస్వాములు, స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చెట్ల పొదల్లో అప్పుడే పుట్టిన పసికందు



దోమకొండ, బతుకమ్మ: కామారెడ్డి జిల్లాలో మానవత్వం మంటగలిసిన ఘటనచోటుచే సు కుంది. అప్పుడే పుట్టిన పసికందును చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లిపోయినఅమానవీయ ఘటన దోమకొండ మండల గ్రామ శివారులో కలకలం రేపింది. అయితే గొర్రెల కాపర్లఅప్రమత్తతతో శిశువుకు ప్రాణాపాయం తప్పింది.దోమకొండ మండల గ్రామ శివారులోని చెట్ల పొదల మధ్య నుంచిపసికందు ఏడుపు వినిపించింది అటుగా గొర్రెలు కాస్తున్న కాపర్లు గమనించారు. వెంటనే అక్కడికి వెళ్లి చూడగా అప్పుడే పుట్టిన ఆడ శిశు వు కనిపించింది. దీంతో మాత్రంఆలస్యం చేయ కుండా స్థానిక పోలీసులకు సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని శిశువును రక్షించారు. కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. చిన్నారి భాధ్యతను ఐసిడిఎస్ అధికా



రులకు అప్పగించారు. అడ పిల్ల పుట్టింద నివది లేశారా లేక అవాంఛిత గర్భం దాల్చడంతో వది లేశారా అనే అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి

న్యాయవాదుల సంక్షేమానికి నిరంతర కృషి

- రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ చలకాని వెంకట్ యాదవ్



నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :న్యాయవాదుల సంక్షేమ సాధనే తన ప్రథమ కర్తవ్యమని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ చలకాని వెంకట్ యాదవ్ అన్నారు.గురువారం నిజామాబాద్ జిల్లాకోర్టు సముదాయంలోని సమావేశపు హల్ లో నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నీలకంఠ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగించారు.న్యాయవాదుల సంక్షేమ నిధికి, హెల్త్ కార్డులకు సరిపోయినన్ని ఆర్థిక వనరులు లేవని దానికి తోడు అడ్వకేట్స్ ఫీ రూల్స్ లో కొన్ని సవరణలు అవసరమని బార్ అధ్యక్షులు నీలకంఠ రావు, ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి తెలిపిన నేపథ్యంలో ఆయన పై విదంగా స్పందించారు. పెరిగిన ధరల సూచికి అనుగుణంగా న్యాయవాదుల సంక్షేమ నిధికి ఆర్థిక తోడ్పాటు అవసరమేనని యాదవ్ అన్నారు. హెల్త్ కార్డులకు ప్రస్తుతం అందజేస్తున్న రెండు లక్షలను ఐదు లక్షలకు పెంచే విదంగా గట్టి ప్రయత్నాలు చేస్తానని తెలిపారు. అడ్వకేట్స్ రూల్స్ లో ఫీజుల పెంపులో సవరణలు చాలా అవసరని అందుకు బార్ కౌన్సిల్ తీవ్రంగా శ్రమిస్తుందని పేర్కొన్నారు. న్యాయవాదిగా న్యాయవాదులతో కలిసి నడుస్తానని ఉమ్మడి ఉండి అందరి ప్రయోజనాలు కాపాడుతానని ఆయన తెలిపారు. న్యాయవాదుల స్వరం బార్



కౌన్సిల్ అని అందులో న్యాయవాదుల గొంతుకగా పని చేస్తానని వెంకట్ యాదవ్ అన్నారు. సమావేశానంతరం వెంకట్ యాదవ్ ను అధ్యక్షులు నీలకంఠ రావు, సుభాష్ రెడ్డి శాలువాతో సన్మానించారు. సమావేశంలో బార్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ రావు,సీనియర్ న్యాయవాదులు మంతెన రాజేందర్ రెడ్డి, మాధాస్తు రాజారెడ్డి, ఎర్రం గణపతి, శ్రీహరి ఆచార్య, జే. వెంకటేశ్వర్, వి. భాస్కర్, ఆల్లోట్ రవీందర్,మాణిక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నాసాగర్‌లో పేకాట స్థావరం పై పోలీసుల దాడి

8 మంది వ్యక్తులు, రు 24 వేల నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలుస్వాధీనం



ఎల్లారెడ్డి, బతుకమ్మ : ఎల్లారెడ్డి మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎల్లారెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు ఈ దాడిలో పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి ?24,600 నగదు, 6 మొబైల్ ఫోన్లు మరియు 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ పేకాట జూదం వంటి చట్టవిరుద్ధ కార్యాలపాలకు పాలు పడితే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాన్సువాడలో సివిల్ సప్లయ్ అధికారుల దాడులు

75 గ్యాస్ సిలెండర్ల సీజ్



బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ పట్టణం లోని రాజారాం దుబ్బాలో ఒక గోదాంపై సివిల్ సప్లయ్ అధికారులు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలెండర్ ను నిల్వ ఉంచి డొమెస్టిక్ సిలెండర్ నుంచి కమర్షియల్ సిలెండర్లను నింపుతున్నారన్న సమాచారం మేరకు పౌర సరఫరాల అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 75 సిలెండర్లను సీజ్ చేశారు. ఈ మేరకు సంబంధిత గోదాము యజమానితో పాటు నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. బాన్సువాడ పట్టణంలో జరుగుతున్న అక్రమ సిలెండర్ల ఫిల్లింగ్ దందా వ్యవహారం గుట్టుర్టట్టయ్యింది.

టపాసుల దుకాణాల నిర్వాహకులపై తప్పనిసరిగా అనుమతి పొందాలి

బోధన్, బతుకమ్మ : బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో దీపావళి సందర్భంగా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసే యజమానులు తప్పని సరిగా అనుమతులు పొందాలని పట్టణ సిఐ వెంకట నారాయణ తెలిపారు. దుకాణదారులు పోలీస్, ఇతర శాఖల అనుమతులు పొందాలని తెలిపారు. దుకాణాల వద్ద నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



ఆడబిడ్డ జన్మిస్తే తాత కానుకగా రూ.5 వేల ఆర్థిక సహాయం...

– క్రీడలు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయి...

– బీఆర్ఎస్ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త మోరల్ శ్రీనివాస్...

రుద్రూర్ (పోతంగల్), బతుకమ్మ న్యూస్ : ఆడబిడ్డ జన్మిస్తే తాత కానుకగా రూ.5 వేల ఆర్థిక సహాయం, నీరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో పోతంగల్ మండల బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవకర్త ఎంఏ హకీమ్ చేపట్టిన సేవా కార్యక్రమం కొనసాగుతోంది. గురువారం పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామానికి చెందిన రమేష్ దంపతులకు బీఆర్ఎస్ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త మోరల్ శ్రీనివాస్‌తో కలిసి రూ.5 వేల నగదు కానుక అందజేశారు. అంతకు ముందు ఇటీవల కోడిచర్ల గ్రామానికి చెందిన బేగరి రమేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, వల్లేపల్లి శ్రీనివాస్



తదితరులు పాల్గొన్నారు.

– క్రీడలు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయి...

పోతంగల్ మండల కేంద్రంలో తాటిబెల్లం టీ పాయింట్ నిర్వాహకుడు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ నాయకుడు మోరల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా టాస్ వేసి ఫైనల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోరల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రీడలు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లతో రైతులకు కష్టాలు

పైపులు ధ్వంసం,విద్యుత్ తీగలు తెగిపోతున్నాయంటూ ఆవేదన

సాలురా, బతుకమ్మ : సాలురా మండలంలోని తగ్గెల్లి మంజీర నుంచి ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక తరలించే కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు పంట పొలాలకు నీటిని సరఫరా చేసే పైపులపై నుంచి ట్రాక్టర్లను నడుపుతూ వాటిని ధ్వంసం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా విద్యుత్ తీగలు సైతం



తెగిపోతుండటంతో తీవ్ర నష్టం జరుగుతోందని వాపోతున్నారు. ఈ విషయంపై ట్రాక్టర్ డ్రైవర్లను ప్రశ్నిస్తే తమపైనే దాడులకు దిగేందుకు ప్రయత్నిస్తున్నారని



రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇసుక రవాణా వల్ల పంటలకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇసుక ట్రాక్టర్ల రాకపోకల వల్ల రైతులకు కలుగుతున్న నష్టాన్ని అరికట్టాలని, పంట పొలాలకు వెళ్లే నీటి పైపులు, విద్యుత్ తీగలకు రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు. తమకు జరిగిన నష్టానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులపై దీర్ఘకాలిక పరిష్కారాలు

డిసెంబర్ 8న తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్

మంత్రులతో సమీక్షించిన

సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, బతుకమ్మ : ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులతో ఎదురవుతున్న సమస్యలు, వాటిని ఎదుర్కొనడానికి తక్షణ చర్యలతో పాటు దీర్ఘకాలిక పరిష్కారాలపై ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 లో భాగంగా డిసెంబర్ 8న తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్ నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్ల పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సమ్మిట్ వేదిక, వివిధ హాళ్లు, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మంత్రులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ఒక లైజనింగ్



అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. సమ్మిట్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ముందుగానే ప్రతినిధులకు అందజేయడంతో పాటు వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించాలని సూచించారు. ప్రతి విభాగానికి ప్రత్యేక అధికారితో పాటు భద్రతా అధికారిని నియమించాలని సూచించారు. సమ్మిట్‌కు పటిష్ట మైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునేందుకు, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానాలు అందించాలన్నారు. నవంబర్ 15 నాటికి సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించి పూర్తి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌తో పోలిస్తే ఈసారి మరింత విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు , గడ్డం వివేక్ వెంకటస్వామి సభ్యులుగా ఉన్న మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాట్ల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ముఖ్యమంత్రి సూచించారు.

వాతావరణ మార్పులపై ప్రత్యేక చర్చ

వాతావరణ మార్పుల వల్ల తలెత్తే సమస్యలు, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు డిసెంబర్ 8న ప్రత్యేకంగా తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్ నిర్వహించనున్నారు. ఈ సదస్సులో దాదాపు 200 మంది శాస్త్రవేత్తలు, రైతులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొంటారు. కరువును తట్టుకునే వ్యవసాయం, పశుసంరక్షణ, తాగునీటి భద్రత, అధిక ఉష్ణోగ్రతల నుంచి రక్షణ, అడవులు, జీవవైవిధ్య పరిరక్షణ, వ్యర్థాలను సంపదగా మార్చడం వంటి ఐదు ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే వాతావరణ మార్పుల కారణంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలతో పాటు దీర్ఘకాలిక కార్యాచరణను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో కరువు, వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించే దిశగా ఈ సదస్సు నిర్ణయాత్మక పాత్ర పోషించాలని అధికారులను ఆదేశించారు.

తండ్రిని హత్య చేసిన కుమారుడికి యావజ్జీవ కారాగార శిక్ష...

రుద్రూర్, బతుకమ్మ :రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన తండ్రి హత్య కేసులో నిందితుడైన కుమారుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.3,000/- జరిమానా విధిస్తూ బోధన్ 5వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.వరూధిని గురువారం తీర్పు వెలువరించారు. రుద్రూర్ మండలం అక్బర్ నగర్ గ్రామానికి చెందిన నిందితుడు షేక్ మహబూబ్ 30 డిసెంబర్ 2024 న అర్ధరాత్రి తన తండ్రి షేక్ అహ్మద్ నిద్రిస్తున్న అర్ధరాత్రి ఆయన ముఖం పై, కడుపు పై చేతులతో పిడికిలి బిగించి పలుమార్లు బలంగా గుద్ది హత్య చేసినాడు. ఈ సంఘటనకు సంబంధించి రుద్రూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. సాయన్న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం రుద్రూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్. కృష్ణ కేసు దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిపై బోధన్ న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన అదనపు జిల్లా జడ్జి వరూధిని నిందితుడు మహబూబ్ కు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.3,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

విద్యార్థిని రెంజర్ల శ్రీవల్లి ఎంపిక



నందిపేట్ బతుకమ్మ, నవంబర్ 5,6,7 తేదీలలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) రాష్ట్ర స్థాయి అండర్-17 బాలబాలికల వాలీబాల్ పోటీలకు నందిపేట్‌లోని శ్రీ గీతా కాన్వెంట్ హై స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని రెంజర్ల శ్రీవల్లి ఎంపికైంది.ఈ నెల 4వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డిఎస్ఏ గ్రౌండ్‌లో ఉమ్మడి జిల్లా జట్ల మధ్య నిర్వహించిన ఎంపిక పోటీలలో శ్రీవల్లి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కానూరి గంగా సాగర్, డైరెక్టర్ కానూరి శోభ, ప్రధానోపాధ్యాయులు చెలిమెల గంగా భూషణ్, వ్యాయామ ఉపాధ్యాయులు . ముత్యం, మర్రిపల్లి సుమలత, సీనియర్ ఉపాధ్యాయులు . చిన్నయ్య విద్యార్థి శ్రీవల్లిని ప్రత్యేకంగా అభినందించారు.

నిజామాబాద్ అర్బన్ ఖో -ఖో ఎంపికలు పూర్తి




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ డీఎస్ఏ మైదానంలో జరిగినటువంటి నిజామాబాద్ అర్బన్ ఖో - ఖో అండర్-17 బాయ్స్, గర్ల్స్ సెలక్షన్స్ పూర్తి చేసినట్లు ఖోఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అజ్మత్ ఖాన్, శ్రీనివాస్ (హాకీ) తెలిపారు. నగరంలోని డిఎస్ఏ గ్రౌండ్‌లో ఖోఖో ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలకు నిజామాబాద్ అర్బన్ లోని వివిధ పాఠశాలల నుండి దాదాపుగా బాలురు 180, బాలికలు 160 పాల్గొన్నారని తెలిపారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 7న శనివారం ఆర్మూర్ మండలంలోని పిప్పిరీ గ్రామంలో జరగనున్న జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులను ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ ఖాన్, శ్రీనివాస్ (హాకీ) మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే ఈ పోటీల్లో నిజామాబాద్ అర్బన్ మొదటి స్థానంలో నిల్వాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ జోనల్ ఇంచార్జ్ నరేంద్ర చారి, కోశాధికారి గంగ మురళి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, సంతోష్, నవీన్, ఆనంద్, మహిపాల్, నాగరాజు, బాలు, భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, యోగి, భోజలక్ష్మి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకు భూమి పూజ



భీమ్ గల్, బతుకమ్మ :మండలంలో పురానిపేట గ్రామంలో నూతనంగా మంజూరైన 8 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులకు ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ గురువారం భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరమని వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమ దేవేందర్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి..



కమ్మర్‌పల్లి, బతుకమ్మ :మండలంలోని కొత్తచెరువు తండా గ్రామానికి చెందిన అపావత్ సంగీత, అపావత్ లత లకు ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి పథకం చెక్కులను గ్రామ సర్పంచ్ లకావత్ సంతోష్ గురువారం రోజున పంఎణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లకావత్ సంతోష్ మాట్లాడుతూ..కల్యాణలక్ష్మి పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందడంతో పాటు ఆడపిల్లల తల్లిదండ్రులకు ఎంతో ఊరట లభిస్తోందని పేర్కొన్నారు.అర్హులైన పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి అదేవిధంగా చెక్కుల పంపిణీలో సహకరించిన గ్రామ సర్పంచ్ లకావత్ సంతోష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత.. అర్హులంతా నమోదు చేసుకోవాలి

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడాల గంగరాజు



బిచ్కుంద,బతుకమ్మ :ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అంటే కేవలం ఓటు హక్కును తొలగించే ప్రక్రియ మాత్రమే కాదని, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే మహత్తర ప్రక్రియ అని కామారెడ్డి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా జనరల్ సెక్రటరీ బుడాల గంగరాజు అన్నారు. గురువారం బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటరు నమోదు, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బుడాల గంగరాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు.

18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి:

వయస్సు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకోవడంతో పాటు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమాజంలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేవన్, ముప్పిడి జ్ఞానేశ్వర్, రామాగౌడ్, మారుతి, చంద్రకాంత్ పాటిల్, లక్ష్మణ్ చారి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

దాశరథి కృష్ణమాచార్యకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘన నివాళి

తెలంగాణ అస్తిత్వాన్ని అక్షరాల్లో ఆవిష్కరించిన మహాకవి దాశరథి

హైదరాబాద్, బతుకమ్మ : తెలంగాణ సాహితీ వైభవానికి, సామాజిక చైత న్యానికి ప్రతీకగా నిలిచిన మహాకవి, సంఘ సంస్కర్త దాశరథి కృష్ణమా చార్య వర్ధంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఘనంగా నివాళులర్పిం చారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని తన కలంతో ప్రపంచానికి చాటిన దాశరథి చిరస్మరణీయుడని ఆయన కొనియాడారు.'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అంటూ తెలంగాణ గొప్పతనాన్ని, ప్రజల ఆకాంక్షలను తన కవిత్వంలో ప్రతిబింబించిన దాశరథి, అక్షరాలనే ఆయుధాలుగా మలిచి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపిస్తూ, తెలంగాణ విముక్తి పోరాటంలో సాహిత్యం ద్వారా కీలక పాత్ర పోషించిన ధీశాలి అని స్మరించుకున్నారు. దాశరథి రచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని, తెలంగాణ భాష, సంస్కృతి, అస్తిత్వ పరిరక్షణకు ఆయన సాహిత్యం మార్గదర్శకంగా నిలుస్తుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆ మహాకవి ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు.

కామారెడ్డి జిపిఓ ఆసోసియేషన్ అధ్యక్షులుగా లింగాపూర్ రాజు

కామారెడ్డి, బతుకమ్మ:తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూ నియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా లింగాపూర్ రాజు ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. గురువారం కామారెడ్డి పట్టణంలోని ఆర్ అం డ్.బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. కామారెడ్డి జిపిఓ ఆసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా లింగాపూర్ రాజు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బోరంచ నరేష్, జయంతి సెక్రెటరీ డి రాజు, ఆర్గనైజర్ సెక్రటరీ రవి శ్రావణ్, విజయ్ అసోసియేషన్ అధ్య క్షులుగా అడ్డి రవి, ఆర్.బాబు. పి శంకర్, కోశాధికారి కెంగేరాల సత్యం, ఉపాధ్యక్షులు సిద్దం కిషన్, కిషన్ ప్రసాద్, దాసరి సాయిలు, ధారబోయిన పర్యయ్య, సిలహాదారులు ప్రభాకర్ సాయికుమార్ శంకర్ కార్యవర్గ సభ్యులు పి రాజు, ఎం, హరి, మారుతి, రవి, కే రాజశేఖర్ జె రాజేందర్, ఏ రవి ఎన్నుకున్నారు.



పేదలు, మహిళలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట

సిరికొండ మండల అభివృద్ధికి రూ.10 కోట్లతో పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

సిరికొండ, బతుకమ్మ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనక్కి తగడం లేదని స్పష్టం చేశారు. గురువారం సిరికొండ మండలంలో సుమారు రూ. 10 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ పథకం



కోసం ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు రూ. 13 వేల కోట్లను కేటాయించిందన్నారు. మహిళలను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో



ఇప్పటివరకు రూ. 70 వేల కోట్లకు పైగా వడ్డీలేని రుణాలు అందించామని పేర్కొన్నారు. మహిళలు చిన్నచిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా ఆర్టీసీ బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటి పెద్ద వ్యాపారాలు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు హైదరాబాద్‌లోని శిల్పారామంలో స్టాళ్లు ఏర్పాటు చేసి మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామన్నారు.

కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు

జుక్కల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు మాజీ ఎమ్మెల్యే షిండే కౌంటర్

మద్నూర్,బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారపోసిన ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)పై వ్యక్తిగత విమర్శలు చేయడం సమంజసం కాదని, ఆయనపై విమర్శలు చేసినంత మాత్రాన తెలంగాణ ఉద్యమ చరిత్రను ఎవరూ చెరిపేయలేరని మాజీ ఏమ్మెల్యే హన్మంత్ షిండే స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా దూషించడం అంటే కోట్లాది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమరుల త్యాగాలను అవమానించడమేనని వారు మండిపడ్డారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు మాజీ ఏమ్మెల్యే హన్మంత్ షిండే చేసిన వ్యాఖ్యలకు తాము పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుత జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావును ఉద్దేశించి వారు పలు ప్రశ్నలు సంధించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ, వాటికి ఒక హద్దు, సంస్కారం ఉండాలని హితవు పలికారు. కేసీఆర్‌ను విమర్శించే ముందు ప్రత్యేక రాష్ట్రం కోసం



జరిగిన పోరాటాలు, యువత చేసిన బలిదానాలను ఒక్కసారి గుర్తుచేసుకోవాలని సూచించారు.ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు నిజంగా ప్రజల పక్షాన నిలబడాలనే చిత్తశుద్ధి ఉంటే, వ్యక్తిగత విమర్శలు పక్కనపెట్టి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజాక్షేత్రం నుండి కొన్ని కీలక డిమాండ్లను లేవనెత్తారు: రైతుల కన్నీళ్లు: జుక్కల్ నియోజకవర్గంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే స్పందించాలి అని కోరారు.ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలపై స్పష్టమైన సమాధానం చెప్పాలి అన్నారు గ్రామాల్లో

నెలకొన్న రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలి అన్నారు నియోజకవర్గంలో సాగునీటి కొరతకు శాశ్వత పరిష్కారం చూపాలి అని తెలిపారు అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఎక్కడ ఉందో సమాధానం చెప్పాలి అని కోరారుఅధికారాలు, ప్రభుత్వాలు మారవచ్చు కానీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన పోరాటం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని వారు పేర్కొన్నారు. ప్రజలు నాయకుల నుండి వ్యక్తిగత దూషణలు కోరుకోవడం లేదని, తమ జీవితాల్లో మార్పు తెచ్చే అభివృద్ధిని ఆశిస్తున్నారని హితవు పలికారు.తమ పోరాటం వ్యక్తులపై కాదని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమయ్యే విపరీత ధోరణిపైనేనని స్పష్టం చేశారు. మాటలతో కాకుండా చేతలతో, అభివృద్ధితో తమ నాయకత్వాన్ని నిరూపించుకోవాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు సవాల్ విసిరారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఎవరు మాట్లాడినా సహించేది లేదని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల తరపున గొంతు వినిపిస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు.

కులాంతర వివాహం చేసుకున్నప్పటికి వరకట్న వేధింపులు

నలుగురు ముద్దాయిలకు జైలుశిక్షలు

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :ఒక మాల కులస్థురాలిని ప్రేమించి వివా హం చేసుకుని ఆ తరువాత కులం పేరుతో అవమానించి, దూశించి, నగదు వరకట్నం కోసం వేధింపులకు గురి చేసిన భర్త గడ్డం రంజిత్ గౌడ్ అతని తల్లి గడ్డం సుశీల, గడ్డం ముత్త గౌడ్, వదిన గడ్డం మమత లకు వేర్వేరు నేరాలలో మూడు, ఒకటి, మూడు సంవత్సరాల చొప్పున సాధా రణ జైలుశిక్షలు విదిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల పై జరిగిన అత్యా చారాల విచారణ న్యాయస్థానం స్పెషల్ జడ్జి సుగాలి నారాయణ గురువారం తీర్పు చెప్పారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దయాకర్ గౌడ్ తెలిపిన వివరాలు. ఆర్మూర్ మండలం ఇస్సా పల్లి గ్రామానికి చెందిన గడ్డం రంజిత్ గౌడ్, మాల సామాజిక వర్గానికి చెంది న పట్టేపు ప్రియాంక లు ప్రేమిం చుకుని నిజామాబాద్ నగరంలోని ఆర్య సమాజంలో 2016 సంవత్సరం జూన్ 13 వ తేదీన కులాంరత వివాహం చేసుకున్నారు.వీరి పెళ్లి రంజిత్ తల్లితండ్రులు సుశీల, ముత్తగౌడ్ లతో పాటు అతని వదిన మమత లకు నచ్చలేదు. కులం తక్కువ దాన్ని పెళ్లి చేసుకున్నాడని ఇంటిలోకి రానీయ లేదు. దాంతో రంజిత్, ప్రియాంక ఆర్మూర్ లోని వెంకటేశ్వర కాలోనిలో కిరాయి ఇంటిలో అద్దెకు ఉన్నారు. దాంపత్య జీవితంలో వీరికి ఇద్దరు కుమారులు జన్మించడంతో శ్రేయాన్సు గౌడ్, ఆర్యన్స్ గౌడ్ గా పేర్లు పెట్టుకు న్నారు. పిల్లలు పుట్టిన కొన్ని సంవత్స రాలకు మళ్లి ఇస్సాపల్లికి వచ్చారు. రంజిత్ తల్లితండ్రులు, వదిన ననేమి రా ఇంటిలో ఉండటానికి ఒప్పుకోలేదు. తిరిగి ఆర్మూర్ పట్టణంలో కిరాయికి ఉన్నారు. కొన్నేళ్లకు రంజిత్ గౌడ్ తన భార్యను నీ వలన తల్లితండ్రులకు దూరంగా ఉంటున్న కులం తక్కువ దానివి అంటు అవమానించే వాడు. నగదు కట్నం నీ తల్లితండ్రుల నుండి తీసుకురావో అంటు వేధింపులకు గురిచేసేవాడు. భర్త శరీరక, మానసిక హింసను తట్టుకోలేని ఆమె తన తల్లితండ్రులను ఓప్పించి ఎనిమిది లక్షలు తీసుకుని వచ్చి భర్తకు ఇచ్చింది అయిన అతని కులం తక్కువ ఎత్తిపొడుపులు అవమానాలు, వరకట్నం వేధింపులు భరించలేక ఆర్మూర్ పోలీసులకు పిర్యాదు చేసింది. పిర్యాదుననుసరించి నేర విచారణ చేసిన పోలీసులు ఛార్జ్‌షీట్ కోర్టులో దాఖలు చేశారు. సాక్షుల సాక్ష్యాలు నమోదు చేసిన స్పెషల్ ఎస్ ఎస్టీ కోర్టు ముద్దాయిలపై నేర అభియోగాలు రుజువు అయినట్లు ప్రకటించింది.కుల వివక్ష పాటించినందుకుగాను మూడు సంవత్సరాల సాధారణ జైలుశిక్షతో పాటు వేయి రూపాయల జరిమాన, వరకట్నం వేధింపులకుగాను మూడు జైలుశిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా,వరకట్నం డిమాండ్ చేసినందుకుగాను ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విదిస్తూ స్పెషల్ జడ్జి సుగాలి నారాయణ తీర్పు వెలువరించారు.

భార్య ఆత్మహత్యచేసుకోవడానికి కారకుడైన భర్తకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష

-నిజామాబాద్ సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ తీర్పు

నిజామాబాద్ లీ గల్, బతుకమ్మ :భార్య ఆత్మహత్యచేసుకోవడానికి కారకుడైన భర్త దుబ్బాక బాలస్వామి కి రెండు నేరాలు కుగాను పది సంవత్సరాలుకఠిన కారాగార శిక్షలు విధిస్తూ నిజా మాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మీగురువారం తీర్పు వెలువరించా రని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డితెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి.జడ్జీ తీర్పు ప్రకారం నిజామాబాద్జిల్లా డిచ్ పల్లి మండలం ధర్మారం (బి) గ్రామ నివాసుల్తన బాలస్వామి, సబ్బని ఉమామహేశ్వరి ప్రేమించుకుని ఏప్రిల్ 2012 సంవత్సరంలో కులాంతర వివాహం చేసుకున్నారు. వీరిదాంపత్య జీవితంలో ఒక కుమారుడు, ఒక కుమార్తె జన్మించారు.వారి పిల్లలు పదిఏనిమిదేళ్లకు ఎదిగారు. పదేళ్లు వారి జీవితం ఒడిదుడు కులతో కొనసాగింది. డబ్బులు అవసరమైనప్పుడు భార్యను శారీరకంగా హింసించి, మానసిక బాధలకు గురి చేసి పుట్టింటి నుండితీసుకురమ్మని బలవంతంగా పంపించేవాడు బాల స్వామీ.కూతురు భాధలు చూడలేక అవసరమైనప్పుడు ఉమా తల్లిసబ్బని నిర్మల ఆదుకునేది. ధర్మారం గ్రామంలో నిర్మలకు ఓపెన్ ప్లాట్ ఉన్నది అదిఅమ్మివేసి అందులో వచ్చే సగం డబ్బులు ఇచ్చే విధంగా తల్లితండ్రులను బలవంతం చేయమనికొన్నేళ్లుగా భార్యను వేధింపులు చేయసాగాడు. భర్త వేధింపులు భరించలేక ఉమా మహేశ్వరి2024 సెప్టెంబర్ 20న తన ఇంట్లో ప్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. నేర అభియోగాలు కోర్టు నేరన్యాయ విచారణ లో రుజువై నట్లు సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ తమ తీర్పు లో నిర్ధారించారు.భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 85 భార్య పట్ల క్రూరత్వం గా ప్రవర్తించినందుకు గానుమూడు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. సెక్షన్ 108 ఆత్మహత్యకు ప్రేరేపించే అందుకుగాను మరో ఏడుసంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా ఖరారు చేశారు. జరిమానాలుచెల్లించని యెడల అదనంగా మూడు నెలల చొప్పున జైలుశిక్ష అనుభవించాలని సెషన్స్ జడ్జిభారత తమ తీర్పు లో పేర్కొన్నారు.జైలు శిక్ష లన్నీ ముద్దాయి బాలస్వామి ఏకకాలంలోఅనుభవించాలని తమ తీర్పు చెప్పారు.